RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఆగష్టు : 20 మంగళవారం సంపుటి : 28 సంచిక : 199





2 లో

# అన్నా కు తోబుట్టువుల రాఖీ

# జర్నలిస్టులను ఫోటోలు తీసిన సీఎం చంద్రబాబు



అగ్ని న్యూస్,అమరావతి(ఆగష్టు 19): వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లి లోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సిఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమేరా ను తీసుకుని స్వయంగా సిఎం ఫోటోలు క్లిక్ మని పించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే సహించను

**- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**




అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగష్టు 19): బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని,అలసత్వం వహిస్తే సహించను అని జిల్లా ఎస్పీ దామోదర్ పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా లోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల వ్రాత పూర్వక 2 లో

## ఎమ్మెల్యే ముత్తుములకు రాఖీ కట్టిన

# తెలుగు మహిళలు



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఆగష్టు 19) : రాఖీ పౌర్ణమి సందర్భంగా గిద్దలూరు పట్టణ తెలుగు మహిళలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు బొంతా లక్ష్మిదేవి, షేక్ ఫాతిమా,చిటికెన లలితా, వెలుతుర్ల మల్లీశ్వరమ్మ, నంద్యాల లక్ష్మి, రవణమ్మ పాల్గొన్నారు.

# అట్టహాసంగా భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ



- పాల్గొన్న ఎమ్మెల్యే కందుల, జనసేనాని కాశీనాధ్



2 లో

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగష్టు19): సగర ఉప్పర భగీరథ వంశస్థుల సేవా సంఘం- మార్కాపురం వారి ఆధ్వర్యంలో స్థానిక కరెంట్ ఆఫీసు దగ్గర మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి,జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాద్ ల ఆధ్వర్యంలో సోమవారం రాజర్షి భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. సంఘం గౌరవాధ్యక్షులు సతికెల రామకృష్ణ, అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మేడిగ వీరాంజనేయులు, కోశాధికారి మట్టం వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం శాస్త్రోక్తంగా, వేదపండితుల మంత్రోచ్చారణలతో ఆధ్యంతం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవాలు, చెన్నకేశవ స్వామి తిరునాళ్ళ సందర్భాల్లో ప్రసాదం పంపిణీ ఉచిత పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు

## అన్నా కు తోబుట్టువుల రాఖీ

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 19) : హైదరాబాద్ నగరంలో ఉన్న మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కి ఆయన తోబుట్టువులు సుశీల,సరోజ ఇరువురూ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఎక్కడున్నా...ఏ హోదాలో ఉన్నా తోబుట్టువుల పట్ల నిరుపమానమైన ఆదరాభిమానం చూపే అన్నా రాంబాబు ని అక్కున చేర్చుకొని బాల్యం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని పరస్పరం అభినందించు కున్నారు.

## ప్రజా ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే సహించను

మొదటి పేజీ తరువాయి

వినతులను స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్ట పరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదుల పై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించి కుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ,ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తారింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు.

ఫిర్యాదుల్లో కొన్ని...

జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద కనిగిరి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రూ.8,50,000/- డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు కనిగిరి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేసింది. అదనపు కట్నం కోసం తన భర్త ,అతని కుటుంబ సభ్యులు కలిసి తనను పలు విధాలుగా వేధిస్తున్నారని కంభం మండలం కు చెందిన ఒక మహిళ పిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు దిశ సీఐ షేక్ ఖాజా వలి, ప్యానెల్ అడ్వకేట్ బివి.శివరామకృష్ణ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ శ్రమకు, పట్టుదలకు నిదర్శనమైన అపర భగీరథుని విగ్రహం కూడలిలో ఏర్పాటు చేయడం యువతకు స్ఫూర్తినిచ్చినట్లు అవుతుందని, ఇది మంచి శుభపరిణామమన్నారు. జనసేన నేత ఇమ్మడి కాశీనాద్ మాట్లాడుతూ సగర బిడ్డలంతా విద్యా, ఉద్యోగ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, శ్రీశైల దేవస్థానం సగర సత్రం అధ్యక్షులు పదమటి కృష్ణయ్య, కర్నూలు జిల్లా చెందిన డాక్టర్ గిద్దయ్య,ఆరేపల్లి మల్లిఖార్జున,యాసం బాల శంకరయ్య , సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరయ్యారు.


పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## ఎడమకల్లు ఫ్యాక్టరీలో భారీ చోరీ

కొమరోలు, అగ్ని న్యూస్(ఆగష్టు 19): మండలంలోని ఎడమకల్లు గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ నారాయణ ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీలో భారీ చోరీ జరిగింది. ఫ్యాక్టరీలోని మేకులు బైండింగ్ వైర్లు తయారు చేసే 17 భారీ మోటర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అంతే కాకుండా ఫ్యాక్టరీలోని 500 కేజీల మేకులను ఫ్యాక్టరీ కి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ ని పగలగొట్టి అందులో ఉన్న రాగి వైరుని చోరీ చేశారు. ఫ్యాక్టరీ నష్టాల బాటలో ఉండడంతో 15 రోజులుగా ఫ్యాక్టరీని మూసివేసి ఉన్నట్లుగా ఫ్యాక్టరీ యజమాని రమణ వెల్లడించారు. సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే వస్తువులను దొంగలు చోరీ చేసినట్లుగా ఫ్యాక్టరీ యజమాని వెల్లడించారు. జరిగిన చోరీ ఘటనపై దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. క్లూస్ టీం ని రంగంలోకి దించి దొంగల వేలిముద్రలను పోలీసులు సేకరించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో బిల్వార్చన, నవధాన్యార్చన





అగ్ని న్యూస్,త్రిపురాంతకం (ఆగస్టు19): త్రిపురాంతకం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవస్థానంలో సోమవారం శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారి దేవస్థానం నందు బిల్వార్చన, శ్రీ అమ్మవారి దేవస్థానం నందు నవదాన్యార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదములు వితరణ చేశారు.

## వాసవి విద్యానికేతన్ లో రక్షాబంధన్ వేడుకలు



అగ్నిన్యూస్, మార్కాపురం (ఆగస్టు19): స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. డైరెక్టర్, ప్రిన్సిపల్ కే రంగయ్య ఆధ్వర్యంలో పిల్లలకు రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను వివరించి ఒకరికొకరికి కంకణం కట్టించారు. అందరినీ వరుస క్రమంలో ఉంచి పురాణాల వివరాలను వెల్లడించి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనం దేశానికి రక్ష అనే నినాదంతో కంకణాలను కట్టించారు. ప్రతి ఒక్క విద్యార్థి సహాయ సహకారాలు అందించుకోవాలని ఆపద సమయాలలో ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

## ఎమ్మెల్యే ముత్తుములకు రాఖీ కట్టిన సోదరీ గీత



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు19):రాఖీ పౌర్ణమి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ప్రశాంతి నగర్ లో నివాసం ఉంటున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి ఆయన సోదరీ చిట్యాల గీత రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తన సోదరిని ఆశీర్వదించారు. అలాగే గిద్దలూరు నియోజక వర్గంలోని ఆడపడుచులందరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు.



## నేడు మండల సర్వసభ్య సమావేశం

- ఎంపీపీ బెజవాడ

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు 19): మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశము నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హాజరవుతున్నారని కావున జడ్పిటిసి ,మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల కో- ఆప్షన్ సభ్యులు, సర్పంచులు తప్పక హాజరు కావాలన్నారు. అజెండా అంశముల వారిగా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మండల పరిధిలోని అధికారులు మీ మీ శాఖలపై నివేదికలు తీసుకొని తప్పనిసరిగా హాజరు కావలసినదిగా కోరారు.మండల స్థాయి అధికారులు వారి అసిస్టెంట్ లను డిప్యూట్ చేయరాదని ఎంపీపీ ఆదేశాలు జారీ చేశారు. సదరు సర్వ సభ్య సమావేశమునకు హాజరు కాని అధికారులపై సంబంధిత జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపుతామన్నారు. కావున ప్రతి ఒక్కరు హాజరై మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, ఎంపీడీవో రాజుకుమార్ కోరారు.

## విద్యావ్యవస్థ పరిష్టత కోసమే పాఠశాల సముదాయాలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు19): మండలం లోని జడ్ పి హెచ్ ఎస్ వీరభద్రా పురం , జడ్ పి హెచ్ ఎస్ బోయలపల్లి, యం పి యు పి కొత్తగోళ్లవిడిపి పాఠశాలలలో శనివారం, సోమవారం లలో ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించినట్లు యం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోయలపల్లి లో ఆకస్మిక తనిఖీ చేసి కార్యక్రమాలు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల కాంప్లెక్స్ సమావేశాలు చక్కగా ఉపయోగించు కోవాలనీ , ఇక్కడ నేర్చుకున్న అంశాలు మీ పాఠశాల తరగతి గదులలో అనుసరించాలన్నారు. 1వ తరగతి కి ముఖ్యంగా విద్యా ప్రవేశం, విద్యాంజలి, టీచ్ టూల్,ఫిరికి, లాంటి కార్యమాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులకు బోధించాలన్నారు. కాంప్లెక్స్ లో జరిగిన విద్యా ప్రవేశం కృత్యాలు ఆకట్టుకున్నట్లు ఆయన తెలిపారు.సమావేశాలకు హాజరైతే ఎంతో కొంత నేర్చుకోవటం వుంటుందనీ , అందరూ కాంప్లెక్స్ సమావేశాలలో భాగస్వామ్యం కావాలనీ తెలిపారు.మరో యం ఈ ఓ 2 మల్లూనాయక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబద్రాపురం ఆకస్మిక సందర్శన చేసి కార్యక్రమాలు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కాంప్లెక్స్ లకు సమయ పాలనతో హాజరు కావాలనీ , సమావేశాలకు హాజరైతే కొత్త సమాచారం తెలుసుకునే అవకాశం వుంటుందన్నారు.ఈ సమావేశంలో విషయాల గురించి చర్చించేటపుడు అందరి భాగస్వామ్యం ,అభిప్రాయ వ్యక్తీకరణ తప్పనిసరిగా వుండాలన్నారు. యం ఈ ఓ లతో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. మంత్రూనాయక్, హేమ్లానాయక్, బాలు నాయక్ , కాంప్లెక్స్ జనరల్ సెక్రటరీలు జిలానీ బాషా, ప్రభాకర్ , శంకర రెడ్డి లు చక్కగా నిర్వహించారనీ సి ఆర్ యం టీ లు మూర్తి , శ్రీనివాసులు, యల్లయ్య, హనుమానాయక్, కోటేశ్వరరావు, దుర్గారావు లు చక్కగా పూర్తిచేయుటలో కీలక పాత్ర వహించారని తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జి వి రెడ్డి




అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 19):జిల్లా ఎస్పీ దామోదర్ ను బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జి వి రెడ్డి సోమవారం కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యల గురించి చర్చించడం జరిగింది. ప్రధానంగా మార్కాపురంలో పరిస్థితులు, ట్రాఫిక్ సమస్యలు ఎస్పీకి వివరించారు. కలిసిన వారిలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడిదం అనిల్, జిల్లా అధికార ప్రతినిధి వద్దిపాటి వెంకటేష్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్, కనిగిరి రూరల్ మండల అధ్యక్షులు గుమ్మా సుబ్బారావు, కనిగిరి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన డాక్టర్ మొర్రి




అగ్ని న్యూస్,రాచర్ల (ఆగస్టు 19): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యడవల్లి లో చదువుతున్నటువంటి విద్యార్థులకు చదువు పట్ల అభిరుచిని పెంపొందించుటకు గత వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి అందించారు. తాను ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థిగా ఉండి చదువుకొని హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరు గత 15 సంవత్సరాల నుండి ప్రోత్సాహక బహుమతులను ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. 6.వ తరగతి నుంచి 10.వ తంగతి వరకు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. గౌస్ భాషా, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దుగ్గాని. శ్రీనివాసులు , దాత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అత్యధిక మార్కులు వచ్చినటువంటి వారిని అభినందించారు. బహుమతులు పొందిన విద్యార్థులు దాతకు ధన్యవాదాలు తెలిపారు.

## కీర్తి మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 19): పట్టణంలోని పొట్టి శ్రీరాములు రోడ్డు గర్రె వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి మెడికల్ స్టోర్ ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కీర్తి మెడికల్ స్టోర్ యజమాని ఈదుల రాజీవ్ రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కీర్తి మెడికల్ స్టోర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రాజీవ్ రెడ్డి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని పూలమాలతో సన్మానించారు. కీర్తి మెడికల్ స్టోర్ వారు మందులను హొూమ్ డెలివరీ అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కీర్తి మెడికల్ స్టోర్ యజమాని రాజీవ్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. కీర్తి మెడికల్ స్టోర్స్ యజమాని మాట్లాడుతూ గిద్దలూరు లోని మా స్టోర్స్ నందు 365 రోజులు 20% మందుల పైన డిస్కౌంట్ ఉంటుందని, మందులు హొూమ్ డెలివరి కూడా కలదు అని ఈదుల రాజీవ్ రెడ్డి తెలిపారు.

## నూతన సి ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంఘాల నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు ( ఆగస్టు 19): 139 కులాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గిద్దలూరు లోని వేణుగోపాలస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ఓ వెంకటయ్య ఆధ్వర్యంలో కొత్తగా గిద్దలూరు అర్బన్ ఏరియా కు బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సురేష్ ను మర్యాదపూర్వకంగా బీసీ సంఘాల నాయకులు కలిసి పూలమాలతో, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు పరదేశి రాజశేఖర్, కోటిలింగాచారి, బి ఓబులేసు, పద్మనాభీచారి, వీర బ్రహ్మచారి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ వెంకటయ్య సిఐ ని కృష్ణాష్టమి పండుగకు ఆహ్వానించగా రావడానికి సానుకూలంగా స్పందించారు.

## జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక




అగ్నిన్యూస్, పెద్ద దోర్నాల(ఆగస్టు 19): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలు యం. విజయలక్ష్మి గోల్డ్ మెడల్ 9.వ.తరగతి, షేక్ .అసిఫా స్వర్ణ పథకం8.వ.తరగతి, కె. కృష్ణవేణి బాయి సిల్వర్ మెడల్, 7.వ.తరగతి, జి. రిషి రజిత పతకం 7.వ.తరగతి లు రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్ -14 , 17 క్యాటగిరి స్కిప్పింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి స్వర్ణం,రజతం పతకాలు కైవసం చేసుకుని విజయభేరి మోగించారు. జాతీయ స్థాయి జంప్ రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.వి. నారాయణరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్ హెచ్. రామా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి ఎంపిక కార్యక్రమం గత నెల జులై 28 .వ.తేదీన నంద్యాల జిల్లా కేంద్రం ప్రదమానంది ఆలయం నందు రాష్ట్ర స్థాయి జంప్ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొని, ప్రతిభను చాటి 4గురు జాతీయ స్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది. జాతీయ స్థాయి పోటీల వేదిక ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు వచ్చే నెల సెప్టెంబర్ - 12 నుండి 14 వ.తేది వరకు మహారాష్ట్ర లోని నాందేడ్ నగరంలో జరిగే జాతీయ స్థాయి జంప్ రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించవలసి ఉంటుంది. కానీ వీరికి దాతలు చేయూత నిచ్చి, ఆర్థిక సహాయ,సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ .వి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ కేవలం చదువుకే పరిమితం కాకుండా ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడాంశంలో ప్రావీణ్యం పొంది ఉండాలని, మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కూడ మంచి ప్రతిభను చాటి, గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి , శరీర ధారుఢ్యానికి ఎంతో దొహద పడతాయని , జాతీయస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి, మన రాష్ట్రానికి , జిల్లాకు, మండలానికి మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు .

అభినందన వెల్లువ మారుమూల ప్రాంతంలో పుట్టి, రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభను చాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బాల బాలికలు విజయలక్ష్మి , ఆసిఫా, కృష్ణవేణి , రిషి లను, శిక్షణ ఇచ్చి, తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ మరియు హెచ్. రామా నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. నారాయణ రెడ్డి, విద్యాశాఖ అధికారి. బి . మస్తాన్ నాయక్ , ఎస్.ఎం.సి. చైర్మన్ ఎస్.కె ఖాదర్ వలీ , స్టాఫ్ సెక్రటరీ వి. నాగ మూర్తి , విజయ మాణిక్యం , అనసూయ దేవి , కిరణ్ కుమార్, పోలయ్య మీటే నాయక్ , శివ కుమారి, చంద్రమౌళి , ఆవులయ్య, యోగా మాస్టర్స్ ఎ.మహేశ్వర్ రెడ్డి , పి.ప్రేమ్ చంద్, గోపి రెడ్డి, ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన

## శ్రీ శ్రీనివాస 4డి స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల





అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు19):పట్టణంలోని పాండురంగ స్వామి గుడి ఎదురుగా నెహ్రూ బజార్ లో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస 4డి స్కాన్ సెంటర్ ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా స్కాన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఏలూరి ప్రసన్నాంజలి, దుగ్గిరెడ్డి ఆదిశ్వర రెడ్డి నీ కోరారు. స్కాన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఏలూరి ప్రసన్నాంజలి, దుగ్గిరెడ్డి ఆదిశ్వర రెడ్డి మాట్లాడుతూ క్లిష్ట పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకుండా మార్కాపురం పట్టణం లోనే అన్ని రకాల పరీక్షలు నిర్వహించేలా అత్యాధునిక 4డి స్కాన్ సెంటర్ ను ప్రారంభించామన్నారు. స్కాన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఏలూరి ప్రసన్నాంజలి తండ్రి ఏలూరి వెంకట నారాయణరెడ్డి సీనియర్ రాజకీయ నాయకుడిగా, సివిల్ కాంట్రాక్టర్ గా ఈ ప్రాంత వాసులకి అందరికీ సుపరి చితుడు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, పారిశ్రామికవేత్త వెన్న పోలిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, టిడిపి రాష్ట్ర నాయకులు శాసనాల బ్రహ్మం ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి,దుగ్గిరెడ్డి ముని రెడ్డి, సివిల్ కాంట్రాక్టర్ ఏలూరి వెంకటనారాయణరెడ్డి లు పాల్గొన్నారు.

## వాహనాల పత్రాలు సక్రమంగా ఉండాలి - ఎస్ఐ



అగ్ని న్యూస్, కొనకనమిట్ల (ఆగస్టు19): మండలంలోని చిన్నారి కట్ల గ్రామంలో వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్సై మాధవరావు సరైన దృపత్రాలులేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని గుర్తించి జరిమానా విధించారు. అలాగే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ఎంతో మేలు చేకూరుతుందని తెలియజేశారు. వాహనాల పత్రాలు సక్రమంగా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాధవరావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రక్త హీనత పై అవగాహన అవసరం



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 19): మండలం లోని గజ్జలకాండ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో ఉన్న రాయవరం గ్రామంలో గల మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల యందు సోమవారం స్థానిక వైద్యులు డాక్టర్ సాయిచరణ్, కిషోర్ కుమార్ రెడ్డి లు విద్యార్థులకు రక్త హీనత పై అవగాహన కల్పించారు. అలాగే రక్తపరీక్షలు నిర్వహించారు. కిశోర బాలికలు రక్తహీనత కు లోనైతే తరచూ జ్వరము, జలుబు, దగ్గు, నీరసము, అలసట, ఆయాసము వంటి లక్షణములు కలుగుతాయని తద్వార అనారోన్యము నకు గురి అవుతారు అని అన్నారు. శరీరక, మానసిక, వికాసము కుంటుపడుతుంది అని తెలిపారు.కెజిబివి లో 191 మందికి, పూలే స్కూల్ లో 130 మందికి,డా.అంబేద్కర్ కాలేజీ లో 320 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి చికిత్స అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీకాంత్,విమలమ్మ,పెద్దన్న,కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా స్థావరాలపై దాడులు

అగ్ని న్యూస్ ,గిద్దలూరు(ఆగష్టు 19): మండలం లోని బురుజు పల్లి గ్రామ సమీపంలోని నాటు సార స్థావరాలపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 1,200 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామని సీఐ కొండారెడ్డి వెల్లడించారు. అలానే 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. నాటు సారా తయారు చేసేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ కొండారెడ్డి హెచ్చరించారు.



## విద్యుత్ షాక్ తో గొర్రెల కాపరి మృతి

అగ్ని న్యూస్, కంభం (ఆగష్టు 19) : బెస్తవారిపేట మండలం సింగర పల్లి గ్రామంలో విషాదం నెలకొంది. విద్యుత్ షాక్ తో రెండు మేకలతో పాటు గొర్రెల కాపరి మృతి చెందాడు. గొర్రెల మేతకై వెళ్లిన కాపరి మృతి చెందడం తో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు.



# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



- సిఐ ఆవుల వెంకటేశ్వర్లు

అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 19): విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసించడం పైనే దృష్టి పెట్టాలని, చెడు సావాసాలకు, చెడు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మండలంలోని రాయవరం గ్రామ సమీపంలో కల పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు తప్పుడు అలవాట్లకు లోనయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మంచి స్నేహితులు ఉంటే జీవితం కూడా సంతోషంగా ఉంటుందని, మంచి స్నేహితుడుని ఎన్నుకోవాలని సూచించారు. మీ పరిసరాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులకు సమాచారం ఇస్తే మంచి చేసిన వారవుతారన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు బయటకు రావని భరోసా ఇచ్చారు. విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మంచి పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామీణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కలకత్తా హత్యాచార నిందితునికి ఉరిశిక్ష వేయాలి...

# బీజేపీ డిమాండ్




అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 19): భారతీయ జనతా పార్టీ ముస్లిం మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో డాక్టర్ మాన్మిత ని కిరాతకంగా హత్య చేసినందుకు నిరసనగా మార్కాపురం పాత బస్టాండ్ చెన్నకేశవ స్వామి దేవాలయం మాడవీధులలో సోమవారం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది. నిందితుడికి వెంటనే ఉరిశిక్ష వేయాలని నినాదాలు చేసుకుంటూ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివికృష్ణారావు, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకురాలు షబానా, మీడియా కన్వీనర్ రామకృష్ణ, రాజా శ్రీకాంత్, అన్యాకుల సుబ్బారావు, మిరియాల వాసవి ప్రియ, సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)